

నేటి బిజెపి మహా పాదయాత్ర విజయవంతం చేయండి

- జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్రాములు ముదిరాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):

నేడు హైదరాబాద్ లో అరాచక వాదాన్ని అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న బిజెపి మహా పాదయాత్ర కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని - మిగతా 2 లో..



సోమవారం 02 నవంబర్ 2026 పేజీలు:08

నూతన పద్మ పెయింటింగ్ షాప్ ను - ప్రారంభించిన ఎమ్మెల్యే



ఆలంపూర్ నవంబరు 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

గద్వాల జిల్లా కేంద్రంలో రాఘవేంద్ర కాలనీ నందు పద్మ పెయింటింగ్ షాప్ తుమ్మలచెరువు చెందిన నర్సింలు షాప్ ను ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.

- మిగతా 2 లో..



మఖ్తల్ లో ఘనంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు మఖ్తల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి వాకిటి శ్రీహరి ఇష్టదైవం శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో మంత్రి వాకిటి శ్రీహరి పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. - మిగతా 2 లో..



సీఐ చక్కెర వెంకటేశ్వర్లుకు సీపీ చేతుల మీదుగా అప్రిసియేషన్ రివార్డు

- విధి నిర్వహణలో ప్రతిభకు అరుదైన గుర్తింపు..

సీఐ చక్కెర వెంకటేశ్వర్లుకు అప్రిసియేషన్ రివార్డు

- సీపీ మేడమ్ చేతుల మీదుగా పురస్కారం..

స్వగ్రామంలో వెల్లువెత్తుతున్న అభినందనలు



చిన్నంబావి, నవంబర్ 01 (ప్రజా జ్యోతి)

పల్లె గడ్డపై పుట్టి.. ప్రతిభను ఆయుధంగా మలుచుకుని.. పోలీస్ శాఖలో తనదైన ముద్ర వేస్తూ స్వగ్రామ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప జేస్తున్నారు పెద్దమారూర్ గ్రామానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ చక్కెర వెంకటేశ్వర్లు. విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధత, నిజాయితీ, అసాధారణ వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖలో సీఐగా విధులు నిర్వహిస్తున్న చక్కెర వెంకటేశ్వర్లు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విశేష ప్రతిభ కనబరిచారు. - మిగతా 2 లో..

మఖ్తల్ లో ఘనంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆలయ ఆవరణలో వందలాదిమందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మఖ్తల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలనే తపనతో 150 పడకల ఆసుపత్రి పనులను శరవేగంగా నడిపించి అతి త్వరలో మఖ్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్న 150 పడకల ఆసుపత్రి వద్ద మరియు ఎమ్మెల్యేగా ఎన్నికైన అతి కొద్ది రోజుల్లోనే 20 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న సంగంబండ బండరాయిని పగలగొట్టించి మూడు మండలాల పరిధిలో అనేక గ్రామాలకు సాగునీరు అందించి రైతులకు ఎన్నాళ్ళ నుంచో వేచి చూస్తున్న స్వప్నాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సాకారం చేసిన సందర్భంగా సంగంబండ బండరాయి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగంబండ గ్రామస్తులు, రైతుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 20 ఏళ్లలో ఎవరు చేయలేని అభివృద్ధిని మంత్రి వాకిటి శ్రీహరి ఆచరణలోకి తీసుకువచ్చి నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్, కోర్టు, డిగ్రీ కాలేజీ లను ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని ఆచరణలోకి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఆత్మకూరు వద్ద కృష్ణా నదిపై నూతన బ్రిడ్జితో పాటు, చిట్యాల, మంతన్ గౌడ్, మల్లేపల్లి, గొల్లపల్లి, చిన్న పొర్ల... ఇలా అనేక గ్రామాల వద్ద బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. రోడ్లు లేని గ్రామాలకు రహదారులను ఏర్పాటు చేశారని తెలిపారు. వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మునిసిపాలిటీలలో సిసి రోడ్లు వెలువలా వచ్చాయని గుర్తు చేశారు. దాదాపు 1800 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేస్తున్నారని, మంత్రి వాకిటి శ్రీహరి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నేటి బిజెపి మహా పాదయాత్ర విజయవంతం చేయండి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నారాయణపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్రాములు ముదిరాజ్ నారాయణపేట జిల్లా బిజెపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అపరచానిక్యుడు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా నుంచి బిజెపి శ్రేణులు,బిజెపి అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎన్నికలలో బిజెపితో పోటీ చేయలేక దేశంలో అరాచకాలు సృష్టించి కేంద్ర ప్రభుత్వాన్ని పడగొట్టి అక్రమ మార్గాన అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ దాని మిత్ర పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలు జరిగి బిజెపి విజయం సాధించిన ప్రతిసారి బిజెపి ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,ఆ పార్టీ నాయకులు ఆరోపిస్తూ సిజెపి పేరిట కొత్త పార్టీని సృష్టించి దానిని ముందుకు పోస్టు వెనుక నుంచి మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ దాని మిత్రపక్షాల కుట్రను బయటపెట్టాలని అన్నారు. ఓట్ చోరీ జరిగిందని వెంటనే ఎన్నికల కమిషన్ చీఫ్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన ప్రజల నుంచి స్పందన రాకపోవడంతో కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు కంగుతిన్నాయన్నారు. ఎన్నికలను ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహిస్తే విజయం తమదేనని బీరాలు పలికిన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాలలో కేవలం ఒకే ఒక స్థానాన్ని గెలుచుకోవడం చూస్తే ఆ పార్టీ పని అయిపోయిందని తెలుస్తోందన్నారు. దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రధాని మోదీని టార్గెట్ చేసి కాంగ్రెస్ దాని తోక పార్టీల నాయకులు రాద్ధాంతం చేయడాన్ని ప్రజలు సహించలేకపోయారని అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన శాస్తి కలిగించారని వెంకట రాములు దుయ్యబట్టారు. దేశంలోని నాలుగు రాష్ట్రాలలో జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాలలో కేవలం ఒకే ఒక స్థానాన్ని గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ సిగ్గు విడిచి ఢిల్లీలో ధర్నా చేయడాన్ని ప్రజలు ఎంత మాత్రం సహించబోరని అన్నారు. కాంగ్రెస్ దానితో ఒక పార్టీల కుట్రలను బయటపెట్టేందుకు నవంబర్ 2న బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు.

నూతన పద్మ పెయింటింగ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే కి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, పి .ఎ .సి ఎస్ చైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీలు జె విజయ్ కుమార్ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రాజు, యువ నాయకులు ఉమర్ నర్సింలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఐ చక్కెర వెంకటేశ్వర్లుకు సీపీ చేతుల మీదుగా అప్రిసియేషన్ రివార్డు

మొదటిపేజీ తరువాయి

ఆయన సేవలను గుర్తించిన పోలీస్ శాఖ ఉన్నతాధికారులు పోలీస్ రివార్డ్స్‌లో భాగంగా ప్రతిష్ఠాత్మకమైన 'అప్రిసియేషన్ రివార్డు' అందజేశారు. సీపీ మేడమ్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం.ప్రతిభకు పట్టం.. నిబద్ధతకు పురస్కారం! విధి నిర్వహణలో చూపిన అంకితభావానికి దక్కిన ఈ గుర్తింపు ఆయన వృత్తిపరమైన కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. కేవలం ఉద్యోగ బాధ్యతలకే పరిమితం కాకుండా, వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. పెద్దమారూర్‌కు గర్వకారణం.. యువతకు స్ఫూర్తిప్రదాత! ఒక సాధారణ పల్లె నుంచి ఎదిగి హైదరాబాద్ నగర పోలీస్ శాఖలో తన ప్రతిభను చాటుకుని ప్రశంసా పురస్కారం అందుకోవడం పెద్ద మారూర్ గ్రామానికే గర్వకారణంగా మారింది. ఆయన సాధించిన ఈ ఘనతతో గ్రామస్థులు, బంధుమిత్రులు, యువతలో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. కృషి, పట్టుదల, కర్తవ్యనిష్ఠ ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తన ప్రస్థానం ద్వారా చాటిచెప్పారని ప్రశంసిస్తున్నారు.భవిష్యత్తులోనూ ఇదే అంకితభావంతో విధులు నిర్వహిస్తూ మరిన్ని ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవాలని, పోలీస్ శాఖలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తూ పుట్టిన గడ్డకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పెద్ద మారూర్ గ్రామస్థులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ సీఐ చక్కెర వెంకటేశ్వర్లుకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన

- ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు.విజయుడు

ఆలంపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లో రాజోలి మండలంలో పెద్ద తాండ్రపాడు గ్రామానికి చెందిన జె. శారద జె. కుమార్ ఆహ్వానం మేరకు ఆదివారం అయిజ పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నందు జె. దివ్య వెడ్స్ యం. శివ సాయి ప్రసాద్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసన సభ్యుడువిజయుడు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



మంథన్ గోడ్ ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

దత్తాత్రేయ స్వామి ఆలయంలో

మంత్రి వాకిటి శ్రీహరి పేరుపై ప్రత్యేక పూజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):







తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో మఖ్తల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంథన్ గోడ్,మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్, నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.అనంతరం మఖ్తల్ మండల,మంథన్ గోడ్ గ్రామ ప్రజల తరపున మంత్రి వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి పుట్టినరోజు సందర్భంగా ఎంతో మహిమగల శ్రీ దత్తాత్రేయ స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించి,ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, మఖ్తల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుండేలా ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

దీపావళి సందర్భంగా కుర్ని ప్రీమియర్ లీగ్ సీజన్--5 క్రికెట్ టోర్నమెంట్ నవంబర్ 6, 7, 8 తేదీల్లో మూడు రోజుల పాటు పోటీలు

ఆలంపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో దీపావళి సందర్భంగా కుర్ని ప్రీమియర్ లీగ్ సీజన్--5 (2026) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. అదేవిధంగా నవంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. అయిజ నుంచి మూడు జట్లు, ఆరగిద్ద, రాజోలి, గొర్లఖాన్ దొడ్డి, ఏ క్లాస్‌పురం, మాచర్ల గ్రామాల నుంచి ఒక్కో జట్టు పాల్గొననుంది.

(ఆలయ ఆవరణలో శుభ్రత పనులు)

టోర్నమెంట్ నిర్వహణ నేపథ్యంలో ఆదివారం అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ఆదేశాల మేరకు, 18వ వార్డు కౌన్సిలర్ నరసమ్మ రఘు సూచనతో మున్సిపాలిటీ డోజర్ సహాయంతో ఆలయ ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు. అదేవిధంగా పండిత్ కుర్ని సతీష్, పండిత్ హరీష్, పి జి కె.మనోజ్, కనికే తిరుమల్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.





ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి: ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్

చిన్నంబావి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి)



ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరిం చేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు ప్రజలు తమ సమస్యలు విజ్ఞప్తులపై నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరు కావాలి.చిన్నంబావి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

మున్సిపల్ వాటర్ పైపుపై ఇంటి నిర్మాణం..
నీటి వృథాపై అధికారుల దృష్టి ఎప్పుడు?



పైపు పగిలి వృథాగా పారుతున్న తాగునీరు..

నిర్మాణ అనుమతులపై విచారణ జరపాలని ప్రజల విజ్ఞప్తి



ఆలంపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా,గద్వాల పట్టణంలోని రాజయ్య తోట వెనుక, డ్యాం సబ్‌స్టేషన్ సమీపంలో మున్సిపల్ తాగునీటి పైపులైన్‌కు సంబంధించి ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఓ ప్రైవేటు వ్యక్తి కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టిన ప్రాంతంలో మున్సిపల్ వాటర్ పైపులైన్ దెబ్బతినడంతో నీరు వృథాగా ప్రవహిస్తోంది. తాగునీటి పైపులైన్ ఉన్న ప్రాంతంలో ఇంటి నిర్మాణం చేపట్టడం, నిర్మాణ సమయంలో పైపులైన్‌కు రక్షణ కల్పించకపోవడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. అలాగే ప్రజలకు తాగునీటిని అందించాల్సిన మున్సిపల్ పైపులైన్ దెబ్బతిని నీరు వృథాగా పారుతుండటంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా పైపులైన్ ఉన్న ప్రాంతంలో ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చే ముందు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారా? నిర్మాణం చేపట్టిన వ్యక్తికి పైపులైన్ వివరాలు తెలుసా? నిర్మాణ సమయంలో పైపులైన్ దెబ్బతినకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అదేవిధంగా మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసే సమయంలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా తాగునీటి పైపులైన్లు, డ్రైనేజీలు, ఇతర ప్రజా అవసరాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడటం అత్యంత కీలకం. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత మున్సిపల్ అధికారులతో విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు అదేవిధంగా పైపులైన్ ఎక్కడ ఉంది? ఇంటి నిర్మాణానికి అనుమతులు ఎలా మంజూరయ్యాయి? పైపులైన్ దెబ్బతినడానికి కారణాలేమిటి? ఈ ఘటనకు బాధ్యులెవరు? అనే అంశాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పగిలిన పైపులైన్‌కు తక్షణ మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రయోజనాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



పదవ వార్డులో ఘనంగా
మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):





మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా మఖ్తల్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో కౌన్సిలర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి వాకిడి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో కౌన్సిలర్ కర్రెం చెన్నమ్మ,జి. నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రెం చెన్నమ్మ,జి. నీలప్ప ముదిరాజ్ మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మఖ్తల్ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి పదవ వార్డు ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కర్రెం మహేష్ మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కర్రెం అనిల్, బాదుర్,కర్రెం వెంకటేశ్, వాకిటి గోపాల్, కర్రెం శ్రీనివాస్, క్రాంతి వార్డు ప్రజలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

మల్టిపుల్ అవార్డు అందుకున్న
హకీం విశ్వప్రసాద్
– అభినందించిన క్లబ్ సభ్యులు

నాగర్ కర్నూల్ : నవంబర్ 01 (ప్రజా జ్యోతి)



నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యుడు హకీం విశ్వ ప్రసాద్ కు ప్రతిష్టాత్మకమైన మల్టిపుల్ అవార్డు వరించింది. శనివారం రాత్రి హైదరాబాద్ శామీర్ట్ పేట్ లోని ఒ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన మల్టిపుల్ అవార్డ్స్ నైట్లో గత మల్టిపుల్ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్,మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి,ప్రస్తుత మల్టిపుల్ చైర్మన్ అమరనాథ్ రావు,ప్రస్తుత గవర్నర్ సురేష్ జగ్నని చేతుల మీదుగా ఈ అవార్డును హకీమ్ విశ్వప్రసాద్ అందుకున్నారు. గత సంవత్సరం డిస్ట్రిక్ట్ మెంబర్ షిప్ కో-ఆర్డినేటర్గా పనిచేసిన కాలంలో కొత్తగా లయన్స్ క్లబ్స్ స్థాపించడం,పాత క్లబ్బులలో నూతన సభ్యులను చేర్పించడంలో హకీం విశ్వప్రసాద్ చేసిన కృషికిగాను ఈ అవార్డు లభించింది. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు రాధాకృష్ణ,చెన్న కిషన్ రెడ్డి,హరి నారాయణ్ బట్టడ్ తో పాటు నాగర్ కర్నూల్ క్లబ్ సభ్యులు కూడా అభినందనలు తెలియచేసారు. అనంతరం అవార్డు అందుకున్న హకీం విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ తాను ఇరవై సంవత్సరాల క్రితం నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ లో సభ్యత్వం తీసుకొని అప్పటి నుండి ప్రతి సంవత్సరం అధ్యక్షులను సహకరిస్తూ అనేక సేవకార్యక్రమాలకు చేయూతనిస్తూ,రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలలోను చురుకుగా పాల్గొనడం జరిగిందని, అవార్డు అందుకొన్నందుకు సంతోషంగా ఉందని, రాబోయే కాలంలో కూడ నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ అభివృద్ధికి తొడ్పడతనానికి,అవార్డు రావడానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బిజెపి దే

- బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ బి.కొండయ్య

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):

తెలంగాణలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బిజెపి దేనని బిజెపి రాష్ట్ర నాయకులు బి. కొండయ్య అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని 4 వార్డులో కౌన్సిలర్ పికె నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు బి. కొండయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలోని ఉత్తర ప్రదేశ్,బీహార్ మహారాష్ట్ర, కర్ణాటకలో 28





ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ ఒక్క స్థానం కూడా గెలవలేకపోయిందని, ఎన్డీఏ నాయకత్వంలో 16 స్థానాలు బిజెపి కైవసం చేసుకోవడంతో నరేంద్ర మోడీ పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పదేపదే ఈ ఈవీఎంల ట్యాంపరింగ్ ద్వారా ఓటు చోరీ అయిందని ఆరోపణ చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని ఈ నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల తో జరిగిందని దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, తెలంగాణలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కల్లూరు నాగప్ప,అర్బన్ మండల అధ్యక్షులు, రాజశేఖర్ రెడ్డి,బిజెపి యువ మోర్చ రాష్ట్ర నాయకులు నరేందర్ సాగర్ అడ్వకేట్, కౌన్సిలర్ పికే నరసింహ,బిజెపి నాయకులు రంకుల ఆంజనేయులు,బిజెపి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ సాగర్, బిజెపి ప్రధాన కార్యదర్శిలు, టైలర్ నరేందర్,కుర్వ లింగం,బిజెపి నాయకులు బ్యాటరీ రాజు, నాగరాజు గౌడ్, తిరుపతి అరుణ్ కుమార్,టప్ప అశోక్,అవుసలి వెంకటేష్,బూత్ కమిటీ అధ్యక్షులు టింగిలి నవీన్, రంకుల నవీన్ కుమార్, కట్ట రమేష్,కల్లూరి అరుణ్ కుమార్,కల్లూరి ఆంజనేయులు,బస్వరాజ్, అరవింద్,కుర్వ శివకుమార్, హరీష్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో వైభవంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

- కార్మికుల మధ్య కేక్ కటింగ్...అన్నదాన కార్యక్రమం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):

మంత్రి వాకిటి శ్రీహరి బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి కాబట్టే ఆయన జన్మదిన వేడుకలను కార్మికుల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని 150 పడకల ఆసుపత్రి నిర్మాణం వద్ద మఖ్తల్ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 150 పడకల ఆసుపత్రి నిర్మాణ కార్మికుల మధ్య యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, మున్సిపల్ చైర్ పర్సన్ మానస హనుమంతు, కౌన్సిలర్లు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా కార్మికులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇట్టి విందు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, మున్సిపల్ చైర్మన్ మానస హనుమంతు కార్మికులకు పంచిపెడుతూ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్న ప్రజా నాయకుడి జన్మదిన వేడుకలను మంత్రి వాకిటి శ్రీహరి కలలను నిజం చేసేందుకు కష్టపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 150 పడకల ఆసుపత్రి నిర్మాణ కార్మికుల మధ్యలో మంత్రి ఆశయ పునాదులపై జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి దయంగా పనిచేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి గారికి మఖ్తల్ నియోజకవర్గ ప్రజల, యువజన కాంగ్రెస్ పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్,మఖ్తల్ టౌన్ అధ్యక్షుడు బి.రవికుమార్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అఫ్రోజ్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మల్లేపల్లి రవీందర్,మక్తల్ మండల ఉపాధ్యక్షుబ్యాగరి సురేష్, చిట్యాల అశోక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట సురేష్,కోళ్ల వెంకటేష్ ముదిరాజ్, గణేష్ కుమార్, నీలప్ప ముదిరాజ్, గోవిందరావు,మంజూర్, చెన్నయ్య గౌడ్,నీలగౌడ్,శంకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు





కేజీబీవీల్లో డీఈఓ ఆకస్మిక తనిఖీలు

- పదో తరగతి విద్యార్థినులకు గణిత పాఠాలు బోధించిన డీఈఓ

- విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశం

నాగర్ కర్నూల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో)

విద్యార్థినుల హాజరు, వసతులు, భోజన నాణ్యతపై ఆరా.. రాకొండ కేజీబీవీలో బూట్ల పంపిణీ కస్తూరిబా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థినులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ ఆదివారం కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు, తెలకపల్లి మండలాల్లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి పాఠశాలల నిర్వహణ, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, బోధనా తీరును పరిశీలించారు.ముందుగా తాడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన డీఈఓ రమేష్ కుమార్ పాఠశాలలో విద్యార్థినుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలు, తరగతి గదుల నిర్వహణ, భోజన ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆదివారం మెనూ ప్రకారం విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందుతున్నదీ లేనిదీ పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడిన డీఈఓ వారి విద్యా సామర్థ్యాన్ని, పాఠ్యాంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులకు గణిత సబ్జెక్టును స్వయంగా బోధించి పాఠ్యాంశాలను వివరించారు. గణితంలోని అంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధిస్తూ విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి వారి సమాధానాలను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో



ఉంచుకొని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలని, ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించేలా నిరంతరం సాధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ పరీక్షలకు సమర్థవంతంగా సన్నద్ధం చేయాలని తెలిపారు.అనంతరం తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ సందర్శించారు. అక్కడి పాఠశాల పరిసరాలు, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున విద్యార్థినులకు అందించే బూట్లను పంపిణీ చేశారు. విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు, వసతి సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థినులు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు.కేజీబీవీ పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికలకు విద్యుత్ పాటు ఆరోగ్యకరమైన వాతావరణం, పరిశుభ్రమైన వసతి గృహాలు, నాణ్యమైన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని డీఈఓ తెలిపారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు నిరంతరం



పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, భోజనం తయారీ, వడ్డింపు విషయంలో పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థినుల హాజరు, చదువులో పురోగతి, వసతి గృహాల నిర్వహణపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఈఓ రమేష్ కుమార్ ఆదేశించారు.డిఇఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, కేజీబీవీ పాఠశాలలఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కృష్ణా మండలంలో ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

అభిమానుల ప్రత్యేక పూజలు

కృష్ణా నవంబర్ 01 (ప్రజాజ్యోతి)

కృష్ణ మండల కేంద్రంలోని క్షీరలింగేశ్వర మఠంలో ఆదివారం రాష్ట్ర మత్స్య పాడి పరిశ్రమ, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలిపటేల్ విజయప్ప గౌడ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సందర్భంగా ఆలయంలో పూజలు ప్రత్యేక పూజలు నిర్వహిం కేక్ చేసిన శుభాకాంక్షలు తెలిపారు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జై వాకిటి శ్రీహరి నినదాలతో, సభ్యులు, అభిమానులు పాల్గొని ఒకరినొకరు కేక్ తినిపించుకుని టపాసులు కాల్చి సంబరాలు జరుపు కున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.



అనారోగ్య బాధితుడికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆపన్నహస్తం

ఆసుపత్రికి వెళ్లి పరామర్శ.. రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆపన్నహస్తం అందించారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జేపీ నగర్ తండాకు చెందిన జానీ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఆయన, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి ఆసుపత్రికి వెళ్లి జానీని పరామర్శించారు.ఈ సందర్భంగా జానీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం పొందేందుకు తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి, వార్డు సభ్యులు సునీత ఆనంద్, నరేష్, కిషోర్, గోపాల్, నాయకులు రామకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



కరవును జయించి.. మిర్చితో లక్షల లాభాలు గడిస్తున్న ఆదర్శ రైతు!

- డప్పు పద్ధతిలో బిందు సేద్యం తో అధిక దిగుబడులు

నర్వ, నవంబరు 1 ప్రజా జ్యోతి

ప్రకృతి సహకరించక,ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోతు కరువుని తలపిస్తున్న తరుణంలోనూ ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అద్భుతాలు సాధిస్తున్నారు నారాయణపేట్ జిల్లా, నర్వ మండలం, జంగంరెడ్డిపల్లికి చెందిన రైతు కొత్తబాయి బాబు.తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ పొలంలో సంప్రదాయ నీటి





పారుదల పద్ధతులకు స్వస్తి పలికి, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) విధానంలో పచ్చిమిర్చి సాగు చేపట్టారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, నీటి కొరతను అధిగ మించేందుకు ఆయన ఒక సృజనాత్మక ఆలోచన చేశారు. సాగు నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు తన పొలంలో ఒక స్టోరేజ్ ఫామ్ పాండ్ ను ఏర్పాటు చేసు కున్నారు. దీనికి తనకున్న మూడు





బోర్లను అనుసంధానించారు.బోర్ల ద్వారా వచ్చే నీటిని నేరుగా పంటకు వృథాగా పారించకుండా,మొదట ఈ స్టోరేజ్ ఫామ్ పాండ్‌లోకి మళ్లించి నిల్వ చేస్తారు.దీనివల్ల భూగర్భ జలాలు రీఛార్జ్ అవ్వడమే కాకుండా,కరవు సమయంలో కూడా నీటి లభ్యత తగ్గకుండా చూసుకోగలుగుతున్నారు.

డ్రిప్ పద్ధతితో సత్ఫలితాలు:

ఈ విధంగా నిల్వ చేసిన నీటిని డ్రిప్ (బిందు సేద్యం) ద్వారా పచ్చిమిర్చి మొక్కల వేళ్లకు మాత్రమే అందేలా జాగ్రత్త పడుతున్నారు. దీనివల్ల ప్రతి నీటి బొట్టు సమర్థవంతంగా వినియోగపడటంతో పాటు, కలుపు నివారణ సాధ్యమైంది.ఎల్ నినో ప్రభావంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ,బాబు మాత్రం తక్కువ నీటితోనే నాణ్యమైన పచ్చిమిర్చి దిగుబడి సాధిస్తూ నారాయణపేట్ మార్కెట్‌లో 50,60 ధర పొందుతున్నారు.ఇప్పటికి 2,5 నుంచి 3 లక్షల దిగుబడి పొందారు,"నీరు తక్కువగా ఉందనే భయంతో పంటలు వేయడం ఆపకూడదు. ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసుకుని,డ్రిప్ పద్ధతి వాడితే కరవు కాలంలో కూడా మంచి దిగుబడి, అధిక ఆదాయం సాధించవచ్చు."

కన్నీటి వీడ్కోలులో మాజీ ఎమ్మెల్యే.....

పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబానికి పరామర్శ

మహమ్మదాబాద్ నవంబర్ 1(ప్రజా జ్యోతి)

మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రమేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి రమేష్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమేష్ మృతి చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి సాయి రెడ్డి తిరుమలరెడ్డి జి కిష్టయ్య బి రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొని రమేష్ కు కన్నీటి వీడ్కోలు పలికారు.



గ్రామ సేవ లో పాలమూరు పార్మసి విద్యార్థులు..... ఏడు రోజుల పాటు సేవా కార్యక్రమాలు

మహమ్మదాబాద్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి)

పాలమూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన ఫార్మసీ విద్యార్థులు మహమ్మదాబాద్ మండలంలో ఏడు రోజుల పాటు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉపయోగపడే నినాదాలతో గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.శిబిరంలో భాగంగా విద్యార్థులు, గ్రామ పరిసరాలు,పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణ విద్యా ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రస్తుతం నెలకొన్నఎలినినో పరిస్థితుల ను దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచిస్తూ ఆరోగ్య సర్వే నిర్వహించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారిని డాక్టర్ చిన్నాదేవి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెరగడంతో పాటు గ్రామీణ ప్రజలకు ప్రస్తుత పరిస్థితి పట్ల అవగాహన ఏర్పడుతుందని అన్నారు.శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులకు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



ముడుమాల్ గ్రామంలో ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

కృష్ణా నవంబర్ 01 (ప్రజాజ్యోతి)

కృష్ణ మండలంలోని ముడుమాల్ గ్రామంలో ఆదివారం రాష్ట్ర పశు సంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకిటి భీం శంకర్ మాట్లాడుతూ మన ముద్దు బిడ్డ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మక్తల్ నియోజకవర్గని అభివృద్ధి బాటలో ఉంచారు ఇంకా మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు అని పేర్కొన్నారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె బాలరాజ్, గడుగు వెంకటేష్, కె తమ్మప్ప, మరియు మ్యాకలి నర్సింహ, యం గోపాల్, కె రాఘప్ప, ఈ శ్రీను, యం తాయప్ప, కె లింగప్ప, రాము, పార్శారములు,తదితరులు పాల్గొన్నారు.





ముళ్ల చెట్లును తొలగించిన వార్డు మెంబర్

నర్వ నవంబర్ 1 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని రాయికోడ్ – సీపూర్ ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్ల చెట్లు ఏపుగా పెరగడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి.దీన్ని గుర్తించిన రాయికోడ్ గ్రామ 8వ వార్డు సభ్యురాలు మ్యాతరి మంజుల భర్త మ్యాతరి చెన్నప్ప తన సొంత ఖర్చుతో జేసిబి సాయంతో ఆ ముళ్ల చెట్లను శనివారం తొలగించారు. గతంలో కూడా నర్వ మండల కేంద్రం నుండి రాయికోడ్ గ్రామ ప్రధాన రహదారి కి కూడా ముళ్ల చెట్లను తొలగించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు.



నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి

- ఉద్యోగులు, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమించాలి

- పెన్షనర్ రవీందర్ రెడ్డి పిలుపు

చిన్నంబావి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి)



ఉద్యోగులు, టీచర్లు, పెన్షనర్లు, నాల్గవ తరగతి సిబ్బంది తమ పెండింగ్ బకాయిలు, దీర్ఘకాల కోరికలు వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తూ అందరూ ఏకమై నిరవధిక సమ్మెకు, ధర్నాలకు సిద్ధం కావాలని పెన్షనర్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో విలేకరులతో ఫోన్‌లో మాట్లాడుతూ ఆయన ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలు, చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న డిమాండ్ల సాధన కోసం ఎన్నో విధాలుగా నిరసనలు తెలిపినా ఫలితం కనిపించడం లేదన్నారు. కనీసం చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కారం కాకపోవడం విచారకరమన్నారు. గతంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు 50 రోజులకు పైగా నిరవధిక సమ్మె చేయడంతో ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించిందని గుర్తుచేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాలన్నీ ఐక్యంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నాలకు తావివ్వకుండా సంఘాల నాయకులు సమిష్టి నిర్ణయం తీసుకోవాలన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందే తమ సమస్యల పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అవకాశాన్ని జారవిడుచుకుంటే మరో ఐదేళ్లు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలు, న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గకుండా నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని రవీందర్ రెడ్డి కోరారు..

విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- రాకొండ కేజీబీవీ విద్యార్థులకు బూట్ల పంపిణి

- విద్యార్థులు సమస్యలను నిర్భయంగా తెలపాలి



- డి.ఈ.ఓ రమేష్ కుమార్

తెలకపల్లి : నవంబర్ 01 (ప్రజా జ్యోతి)



విద్యాప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డి.ఈ.ఓ రమేష్ కుమార్ అన్నారు.ఆదివారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామంలోని “కస్తూరిబా గాంధీ” బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించాలు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను,విద్యార్థినులకు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలను, వసతులను పరిశీలించి ప్రభుత్వం తరపున విద్యార్థినులకు అందించిన బూట్లను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థినులతో ముఖా ముఖిగా మాట్లాడి పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు, వసతులపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుని,విద్యార్థినులు తమకు ఎదురవు తున్న సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారు లు చొరవచూపాలన్నారు.కే.జీ.బీ.వీల్లో చదువుతున్న బాలికలకు విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం,పరిశుభ్రమైన వసతిగృహాలు,నాణ్యమైన భోజనం అందించడం ముఖ్యమని,విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు,సమస్య లు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని,భోజనం తయారీ,వడ్డింపు విషయంలో పరిశు భ్రతను పాటించాలని,విద్యార్థినుల హాజరులో,చదువులో పురోగతి,వసతి గృహాల నిర్వహణపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని,పాఠశాలలలో కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా విద్యార్థినుల సమగ్రాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగాపదో తరగతి,ఇంటర్ విద్యార్థినులపై ప్రత్యేకదృష్టి సారించి మెరుగైనఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు,ప్రత్యేకాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.డీ.ఈ.ఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,కే.జీ.బీ.వీ పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.